Registered No. HSE/49 [Price : Rs. 0-90 Paise.

తెలంగాణ రాజపత్రము

# THE TELANGANA GAZETTE

## PART IV-B EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 2] HYDERABAD, FRIDAY, DECEMBER 19, 2014

## TELANGANA ACTS, ORDINANCES AND REGULATIONS Etc.

The following is the authoritative text in English Language of the Ordinance promulgated by the Governor on the 19th December, 2014 is being published under article 348 (3) of the Constitution of India for general information:-

### TELANGANA ORDINANCE No. 2 OF 2014

Promulgated by the Governor in the Sixty-fifth Year of the Republic of India.

**AN ORDINANCE TO PROVIDE FOR THE APPOINTMENT OF THE PARLIAMENTARY SECRETARIES IN THE STATE OF TELANGANA, THEIR SALARIES, ALLOWANCES AND FOR MATTERS CONNECTED THEREWITH OR INCIDENTAL THERETO.**

Whereas, it has become expedient to provide for appointment of Parliamentary Secretaries in the Legislature of the State, their salaries and allowances;

And whereas, the Legislature of the State is not now in session and the Governor of Telangana is satisfied that circumstances exist which render it necessary for him to take immediate action;

Now, therefore, in exercise of the powers conferred by clause (1) of article 213 of the Constitution of India, the Governor hereby promulgates the following Ordinance:-

**Short title and commencement.** 1. (1) This Ordinance may be called the Telangana Parliamentary Secretaries (Appointment, Salaries, Allowances and Miscellaneous Provisions) Ordinance, 2014.

(2) It shall come into force atonce.

**Definitions.** 2. In this Ordinance, unless the context otherwise requires,-

(a) "Chief Minister" means the Chief Minister of Telangana;

(b) "Government" means the State Government of Telangana;

(c) "Member" means a member of either House of the Legislature of the State of Telangana;

(d) "Notification" means the notification published in the Telangana Gazette and the word notified shall be construed accordingly;

(e) "Parliamentary Secretary" means a Member of either House of the Legislature of the State of Telangana appointed as the Parliamentary Secretary under section 3;

(f) "prescribed" means prescribed by the Government by the rules made under this Ordinance.

**Appointment of Parliamentary Secretary.**

3. The Chief Minister may, having regard to the circumstances and the need of the situation, at any time appoint such number of Parliamentary Secretaries from among the Members of either House of the Legislature of the State.

**Rank, Status of Parliamentary Secretary.**

4. A Parliamentary Secretary shall be of the rank and status of a Minister of State.

**Powers, functions and duties of Parliamentary Secretary.**

5. A Parliamentary Secretary shall exercise such powers, discharge such functions and perform such duties as may be deemed fit and proper by the Chief Minister and assigned to each of them and specified by a notification.

Oath of office and secrecy.

6. Every Parliamentary Secretary shall, before entering upon his office, take an oath of office and secrecy in such manner as may be prescribed.

Salary and other allowances.

7. There shall be paid to each of the Parliamentary Secretaries such salary and other allowances as are admissible to a Minister of State under the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953.

Parliamentary Secretary not to draw salary and allowances as Member.

8. Notwithstanding anything contained in any other law for the time being in force a Parliamentary Secretary shall not, while he draws salary and allowances for his office as such Parliamentary Secretary, be entitled to any salary or allowances as a Member of either House of the Legislature of the State.

Parliamentary Secretary not to practice profession etc.

9. A Parliamentary Secretary shall not, during his office as such Parliamentary Secretary, practice any profession or engage in any trade or commerce and undertake for remuneration any employment other than his duties as such Parliamentary Secretary.

Power to remove difficulties.

10. If any difficulty arises in giving effect to the provsions of this Ordinance, the Government may, by order, not inconsistent with the provisions of this Ordinance, remove the difficulty:

Provided that no such order shall be made after the expiry of two years from the date of coming into force of this Ordinance.

11. (1) The Government may, by notification, make rules for carrying out all or any of the purposes of this Ordinance. **Power to make rules.**

(2) Every rule made under this Ordinance shall, immediately after it is made, be laid before each House of the State Legislature, if it is in session and if it is not in session, in the session immediately following for a total period of fourteen days which may comprise in one session or in two successive sessions and if, before the expiration of the session in which it is so laid or the session immediately following, the Legislature of the State agrees in making any modification in the rule or in the annulment of the rule, the rule shall, from the date on which the modification or annulment is notified, have effect only in such modified form or shall stand annulled as the case may be, so however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule.

**E.S.L. NARASIMHAN,**
Governor of Telangana.

**A. SANTHOSH REDDY,**
Secretary to Government,
Legal Affairs, Legislative Affairs &
Justice, Law Department.

Registered No. HSE/49

# తెలంగాణ రాజపత్రము

# THE TELANGANA GAZETTE

## PART IV-B EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 2] HYDERABAD, FRIDAY, DECEMBER 19, 2014

## TELANGANA ACTS, ORDINANCES AND REGULATIONS Etc.

2014, డిసెంబరు 19వ తేదీన గవర్నరు జారీ చేసిన ఈ క్రింది అధ్యాదేశమును అందరి ఎరుక నిమిత్తము ఇందుమూలముగా ప్రచురించడమైనది.

## 2014 లోని 2వ అధ్యాదేశము

భారత ప్రజా రాజ్యపు అరవై ఐదవ సంవత్సరములో గవర్నరుచే జారీచేయబడినది.

# తెలంగాణ రాష్ట్రములో పార్లమెంటరీ కార్యదర్శుల నియామకము, వారి జీతభత్యములు మరియు అందుకు సంబంధించిన లేదా ఆనుషంగికమైన విషయములను గురించి నిబంధించుటకైన అధ్యాదేశము.

రాష్ట్ర శాసనమండలిలో పార్లమెంటరీ కార్యదర్శుల నియామకమును మరియు వారి జీతములు మరియు భత్యములను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడినందుననూ;

రాష్ట్ర శాసనమండలి ఇప్పుడు అధివేశనములో లేనందుననూ మరియు వెంటనే చర్య తీసుకోవలసిన పరిస్థితులు ఏర్పడినవని తెలంగాణ గవర్నరు అభిప్రాయపడినందుననూ:–

భారత సంవిధానంలోని 213వ అనుచ్ఛేదపు ఖండము (1) ద్వారా ఒసగబడిన అధికారాలను వినియోగిస్తూ, గవర్నరు ఇప్పుడు ఇందుమూలంగా ఈ క్రింది అధ్యాదేశాన్ని జారీ చేస్తున్నారు:–

సంగ్రహ నామము మరియు ప్రారంభము. 1. (1) ఈ అధ్యాదేశమును తెలంగాణ పార్లమెంటరీ కార్యదర్శుల (నియామకము, జీతములు, భత్యములు మరియు వివిధ నిబంధనలు) అధ్యాదేశము, 2014 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, వెంటనే అమలులోనికి వచ్చును.

నిర్వచనములు. 2. ఈ అధ్యాదేశములో సందర్భమును బట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప:–

(ఎ) "ముఖ్యమంత్రి" అనగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అని అర్థము;

(బి) "ప్రభుత్వము" అనగా తెలంగాణ ప్రభుత్వము అని అర్థము;

(సి) " సభ్యుడు" అనగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనములలోని ఎవరైనా సభ్యుడు అని అర్థము;

(డి) "అధిసూచన" అనగా తెలంగాణ గెజెటులో ప్రచురించిన అధిసూచన అని అర్థము మరియు అధిసూచిత అను పదమును తదనుసారముగా అన్వయించుకొనవలెను;

(ఇ) "పార్లమెంటరీ కార్యదర్శి" అనగా 3వ పరిచ్ఛేదము క్రింద పార్లమెంటరీ కార్యదర్శిగా నియమించబడిన తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనములలోని ఎవరైనా సభ్యుడు అని అర్థము;

( ఎఫ్) "విహితపరచబడిన" అనగా ఈ అధ్యాదేశము క్రింద చేయబడిన నియమముల ద్వారా ప్రభుత్వముచే విహితపరచబడిన అని అర్థము.

పార్లమెంటరీ కార్యదర్శి నియామకము.

3. ముఖ్యమంత్రి అవసరమైన స్థితిని మరియు పరిస్థితులను దృష్టి యందుంచుకుని ఏ సమయములోనైనను రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సభ్యుల నుండి అట్టి సంఖ్యలో పార్లమెంటరీ కార్యదర్శులను నియమించవచ్చును.

పార్లమెంటరీ కార్యదర్శి యొక్క పదవీస్థాయి మరియు హోదా.

4. పార్లమెంటరీ కార్యదర్శి పదవీస్థాయి మరియు హోదా రాష్ట్ర మంత్రి హోదాలో ఉండవలెను.

పార్లమెంటరీ కార్యదర్శి అధి కారములు, కృత్యములు మరియు కర్తవ్యములు.

5. పార్లమెంటరీ కార్యదర్శి, ముఖ్యమంత్రి సముచితమని మరియు సబబని భావించునట్టి మరియు అధిసూచన ద్వారా నిర్దిష్టపరచబడి మరియు వారి ప్రతి ఒకరికి అప్పగించబడునట్టి అధికారములను వినియోగించవలెను, అట్టి కృత్యములను నిర్వర్తించవలెను మరియు అట్టి కర్తవ్యములను నిర్వహించవలెను.

పదవీ స్వీకారము మరియు రహస్య ప్రమాణము.

6. ప్రతి పార్లమెంటరీ కార్యదర్శి, అతని పదవిలో ప్రవేశించుటకు ముందు విహితపరచబడునట్టి రీతిలో పదవీ స్వీకారము మరియు రహస్య ప్రమాణమును చేయవలెను.

జీతము మరియు ఇతర భత్యములు.

7.ప్రతి యొక పార్లమెంటరీ కార్యదర్శికి తెలంగాణ జీతములు, ఫించను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు చట్టము, 1953 క్రింద రాష్ట్రమంత్రికి వర్తించునట్టి జీతమును మరియు ఇతర భత్యములను చెల్లించవలెను.

పార్లమెంటరీ కార్యదర్శి, సభ్యునిగా జీతమును మరియు భత్యములను తీసునరాదు.

8. తత్సమయమును అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమున్నప్పటికినీ, పార్లమెంటరీ కార్యదర్శి, అట్టి పార్లమెంటరీ కార్యదర్శి పదవికైనట్టి జీతమును మరియు భత్యములను పొందుతున్నప్పుడు, అతను రాష్ట్రశాసన మండలి ఉభయ సదనములలోని సభ్యునిగా జీతమును లేదా భత్యములను పొందుటకు అర్హతను కలిగియుండడు.

పార్లమెంటరీ కార్యదర్శి వృత్తులు మొదలగు వాటిని అవలంభించ రాదు.

9. పార్లమెంటరీ కార్యదర్శి, అట్టి పార్లమెంటరీ కార్యదర్శిగా పదవిలో నున్నప్పుడు, ఏదేని వృత్తిని అవలంభించరాదు లేదా ఏదేని వ్యాపారము లేదా వాణిజ్యములో నిమగ్నము కారాదు మరియు ప్రతిఫలము కొరకు పార్లమెంటరీ కార్యదర్శిగా అతని కర్తవ్యములు కానట్టి ఏదేని ఇతర ఉద్యోగమును చేపట్టరాదు.

10. ఈ అధ్యాదేశపు నిబంధనలను అమలుపరచుటలో ఏదేని చిక్కు ఏర్పడినచో, ప్రభుత్వము, ఈ అధ్యాదేశపు నిబంధనలకు అసంగతము కాకుండా ఉత్తర్వు ద్వారా అట్టి చిక్కును తొలగించవచ్చును: చిక్కులను తొలగించు టకు అధికారము.

అయితే అట్టి ఉత్తరువు ఏదియు ఈ అధ్యాదేశము ప్రారంభమైన తేదీ నుండి రెండు సంవత్సరముల కాలావధి ముగిసిన పిమ్మట చేయరాదు.

11. (1) ఈ అధ్యాదేశపు ప్రయోజనములన్నింటిని గాని లేక వాటిలో వేటినైననుగాని నెరవేర్చుటకు ప్రభుత్వము అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును. నియమములు చేయుటకు అధికారము.

(2) ఈ అధ్యాదేశము క్రింద చేసిన ప్రతి నియమమును, దానిని చేసిన వెంటనే అప్పుడు రాష్ట్ర శాసన మండలి అధివేశమునందున్నచో దాని ప్రతి సదనము సమక్షమున, అది అధివేశనములో లేనిచో దాని వెనువెంటనే వచ్చు అధివేశనములోను దాని సమక్షమున మొత్తము పదునాలుగు దినముల కాలావధి పాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే అధివేశనములోగాని లేదా రెండు అనుక్రమ అధివేశనములోగాని చేరి యుండవచ్చును. అట్లు దానిని ఉంచిన అధివేశనము గాని, దాని వెనువెంటనే వచ్చు అధివేశనము గాని ముగియు లోపల శాసన మండలి ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు లేదా ఆ నియమమును రద్దు చేయుటకు అంగీకరించినచో ఆ మార్పు లేక రద్దు అధిసూచింపబడిన తేదీ నుండి, ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే

అమలు కలిగి ఉండును లేక సందర్భానుసారముగ రద్దగును. అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వం చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

ఇ. ఎస్. ఎల్. నరసింహన్,
తెలంగాణ గవర్నరు.

ఏ. సంతోష్ రెడ్డి,
ప్రభుత్వ కార్యదర్శి,
న్యాయవ్యవహారములు,
శాసన వ్యవహారములు మరియు
న్యాయపాలన, న్యాయశాఖ.

PRINTED AND PUBLISHED BY THE COMMISSIONER OF PRINTING AT LEGISLATIVE ASSEMBLY PRESS, HYDERABAD, 2014.